1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 250 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 250 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 13 August 2025 PAGES : 8 PRICE : 3/-

## అమరావతి నిర్మాణం.. 74 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

ఏపీ రాజధాని నిర్మాణం కోసం మొత్తం రూ.81,317 కోట్ల మేర పనులను సీఆర్డీయే ప్రతిపాదించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, పురపాలక, సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు. రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచినట్లు సీఎం చెప్పారు. 74 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. హౌసింగ్, ఇతర భవనాల నిర్మాణాలు, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలతోపాటు రోడ్లు, డక్టులు, వరద నియంత్రణ పనులు కూడా చేపట్టినట్లు వెల్లడించారు. రికార్డు టైమ్‌లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

## జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారు

**అనేక ఖాళీలుంటే... పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలు మాత్రమే పెట్టారన్న అంబటి**

**బయటి వ్యక్తులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపణ**

**చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను చూడలేదని వ్యాఖ్య**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం ముందు వైసీపీ నేతలు ధర్నాకు దిగారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని ఈసీకి వారు ఫిర్యాదు చేశారు.



ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ... చరిత్రలో ఇంత దారుణమైన ఎన్నికలను తన చరిత్రలో చూడలేదని అన్నారు. ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకుని వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడాల్సి వస్తోందని -మిగతా 2లో

## పోలీసుల కళ్లుగప్పి వెళ్లి.. వైకాపా కార్యాలయంలో ప్రత్యక్షమైన అవినాష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

పోలీసుల కళ్లుగప్పి తప్పించుకుని వెళ్లిపోయిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందుల వైకాపా కార్యాలయానికి వచ్చారు. ఆ పార్టీ కార్యకర్తలు ఆయన్ను ఓ గది లోపలికి పంపించి తలుపులు వేశారు. అవినాష్ వ్యవహారశైలిని తీవ్రంగా పరిగణించిన డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ అశోక్‌కుమార్.. వైకాపా



కార్యాలయం వద్దకు చేరుకున్నారు. గది తలుపులు తీయాల్సిందేనని.. లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని డీఐజీ హెచ్చరించారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అవినాష్ ఉన్న గది తలుపులను కార్యకర్తలు తెరిచారు. ఆ తర్వాత ఆయనతో డీఐజీ, ఎస్పీ మాట్లాడారు. పోలీసుల నుంచి తప్పించుకుని ఎలా వస్తారని అవినాష్‌ను వారు నిలదీశారు. అనంతరం ఆయన్ను నిర్బంధించారు. సాయంత్రం 5 గంటలకు డీఎస్పీ కార్యాలయానికి పోలీసులు తీసుకెళ్లనున్నారు. -మిగతా 2లో

## అమిత్ షాను పొగిడారని రగడ.. కేరళలో చర్చి, సీపీఎం మధ్య మాటల యుద్ధం!

**ఛత్తీస్‌గఢ్‌లో నన్‌ల విడుదలకు సాయపడిన అమిత్ షా**

**కేంద్ర మంత్రిని ప్రశంసించిన తలస్సరీ ఆర్చ్‌బిషప్**

**ఆర్చ్‌బిషప్‌ను అవకాశవాదిగా పేర్కొన్న సీపీఎం కార్యదర్శి**

**సీపీఎం వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన క్యాథలిక్ చర్చి**

**పాలక పార్టీ, చర్చి మధ్య ముదిరిన మాటల యుద్ధం**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 12)

కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సీపీఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ -మిగతా 2లో

## అమరావతిలో రేపే బసవతారం ఆసుపత్రికి శంకుస్థాపన

**అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు**

**శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు**

**తొలి దశలో 300 పడకల సామర్థ్యంలో ఆసుపత్రి నిర్మాణం**

2





## ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 12)

దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ప్రధాని నరేంద్ర మోదీఅధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. -మిగతా 2లో

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 12)



భారత్‌పై పాక్ ఉగ్రవాదులు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్ కు సింధూ జలాలనుఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా..మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా న్యూదిల్లీని కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది.

మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. 'భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?" అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను, పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం.

1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది.

ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది

## వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం: మంత్రి డోలా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ వసతి గృహాలకోసం కూటమి ప్రభుత్వం నిధులు



కేటాయిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే కొత్త హాస్టళ్ల నిర్మాణానికి రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించిదని పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కూటమి పాలనలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. -మిగతా 2లో



## ఒంటిమిట్ట పోలింగ్ కేంద్రంలోకి దూసుకెళ్లిన జగన్ మేనమామ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్టలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద వైకాపా నేతలు హల్‌చల్ చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మేనమామ -మిగతా 2లో

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అత్యంత కీలకం

### జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అత్యంత కీలకమని జిల్లా రెవిన్యూ అధికారి బి చిన ఓబులేసు చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యాధికారులు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఆర్.ఓ. మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించటం, నీరసము, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. దీని బారిన పడకుండా భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని విద్యార్థులకు చెప్పారు. చేతి గోళ్లు ప్రతివారం కత్తిరించుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం చిన్ననాటి నుంచే అలవాటు చేసు కోవాలని విద్యార్థులకు సూచించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు మధ్య గల వారు 5,96,751 ఉన్నట్లు చెప్పారు. ఈరోజు జిల్లావ్యాప్తంగా వీరికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు వేయించుకోలేని వారికి ఈనెల 20వ తేదీన మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఈ సందర్భంగా డిఆర్ఓ, డిఎంహెచ్ఓ, ఇతర అధికారులు స్వయంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ, జిల్లా క్షయ, ఎయిడ్స్ నిర్మూలన అధికారి శ్రీవాణి, డిఐఓ కమలశ్రీ, డిపిఎమ్ఓ సౌజన్య, ఆర్బీఎస్కే డిపిఓ భగీరధి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వర్, ఆర్ఐఓ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు హల్‌చల్ జహీర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ శివాదత్ బోడపాటి విశాఖపట్నం నుండి తిరుపతి వెళ్తుండగా మార్గమధ్యం ఒంగోలులోని ఓ కాఫీ బార్ షాపులో కాసేపు తేనీటి విందు స్వీకరించారు. విషయం తెలుసుకున్న పొదిలి పట్టణ జనసేన నాయకులు హల్చల్ జహీర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహీర్ మాట్లాడుతూ పొదిలిలోని రేషన్ సమస్యల పై వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ రేషన్ సమస్యల పై వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అర్జున్ యాదవ్, మదర్ వలి, ఉమా మహేష్,

## రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించిన చైతన్య కృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్య కృష్ణ రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.జనార్దన్ రావు తెలియజేశారు. ఈ నెల 9, 10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న యస్ చైతన్య కృష్ణ షాట్ పుట్ లో రెండో స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్నట్లు పాఠశాల వ్యాయామ అధ్యాపకుడు ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. విద్యార్థి రజత పథకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆర్ సుధాకర్ నెల్లూరు జిల్లా పార స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు కే యాదగిరి, టీసీ మాల్యాద్రి నాయుడు, గ్రామస్తులు అభినందించారు.

**మొదటి పేజీ తరువాయి**

## జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారు

మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఖాళీ స్థానాల్లో కాకుండా... కేవలం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మాత్రమే ఎన్నికలు పెట్టారని... ఈ స్థానాల్లో గెలిచి జగన్ పనైపోయిందని చెప్పే కుటిల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఓటరు స్లిప్పులను లాక్కొని, వాళ్ల మనుషులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారని అంబటి విమర్శించారు. గతంలో నంద్యాలలో ఇలాగే చేసి గెలిచారని చెప్పారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో దొంగ ఓట్లు వేయించి గెలవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రజాప్రతినిధులను కూడా ఇళ్ల నుంచి బయటకు రానివ్వడం లేదని మండిపడ్డారు. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. టీడీపీ, ఈసీ, పోలీసులు కలిసిపోతే చేసేదేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ దుర్మార్గాలను అర్థం చేసుకుని ప్రజలు సమాధానం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు.

## పోలీసుల కళ్లుగప్పి వెళ్లి.. వైకాపా కార్యాలయంలో ప్రత్యక్షమైన అవినాష్‌రెడ్డి

ఏం జరిగిందంటే..

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఉదయం పోలీసులు అవినాష్‌రెడ్డిని ముందస్తు అరెస్టు చేసి కడపకు బయల్దేరారు. ఈక్రమంలో వైకాపా కార్యకర్తలు ఎర్రగుంట్ల వద్ద వీరి వాహనాన్ని అడ్డుకున్నారు. అవినాష్‌రెడ్డి కూడలి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల కళ్లుగప్పి ఎర్రగుంట్ల నుంచి అవినాష్‌రెడ్డి తన వాహనంలో వెళ్లిపోయారు. సింహాద్రిపురం వైపు వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆయన్ను వెంబడించారు. పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో అవినాష్‌రెడ్డి కోసం గాలించారు. ఈ క్రమంలో ఆయన పులివెందుల వైకాపా కార్యాలయంలో ప్రత్యక్షం కావడంతో పోలీసులు ఆయన్ను నిర్బంధించారు.

## అమిత్ షాను పొగిడారని రగడ.. కేరళలో చర్చి, సీపీఎం మధ్య మాటల యుద్ధం!

వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

**అసలేం జరిగింది?**

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బీజేపీని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.

**తీవ్రంగా స్పందించిన చర్చి వర్గాలు**

గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చిడయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. "గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలి" అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు.

తలస్సరీ ఆర్చిడయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సీపీఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఏకేజీ సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది. 'అవకాశవాది' అనే పదం గోవిందన్‌కే సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.

## అమరావతిలో రేపే బసవతారం ఆసుపత్రికి శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 12)

అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి రేపు శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు - అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు.

అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థ్యంతో నిర్మించనున్నట్టు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 2014-19 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

## ఏపీలో సెమీ కండక్టర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్స్, డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది.

మంత్రి నారా లోకేశ్ హర్షం.. మోదీకి థాంక్స్!

ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన %జుఆజ్పుఈ% కో. లిమిటెడ్‌తో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం: మంత్రి డోలా

పేద విద్యార్థులు చదువుకునే వసతి గృహాల్లో నాణ్యమైన బియ్యం అందిస్తున్నామన్నారు. మొత్తం రూ.300 కోట్లను అభివృద్ధి పనులకు సాంఘిక సంక్షేమ శాఖలో నిధుల కేటాయించామన్నారు. వైకాపా ప్రభుత్వం కేటాయించిన నిధులు ఐదేళ్లకు కేవలం రూ. లక్షల్లో ఉంటే.. తమ ప్రభుత్వం రూ.కోట్లల్లో ఖర్చు చేస్తోందన్నారు

## ఒంటిమిట్ట పోలింగ్ కేంద్రంలోకి దూసుకెళ్లిన జగన్ మేనమామ

రవీంద్రనాథ్‌రెడ్డి సహా పలువురు నేతలు పోలింగ్ కేంద్రంలోకి దూసుకెళ్లారు. కుర్చీలు, బారికేడ్లను తోసేసి లోపలికి చొచ్చుకెళ్లారు. వైకాపా నేతలను పోలీసులు చెదరగొట్టారు.

మరోవైపు మధ్యాహ్నం 3 గంటల సమయానికి పులివెందులలో 71.36 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం ఓట్లు 10,601 కాగా.. ఇప్పటి వరకు 7,565 ఓట్లు పోలయ్యాయి. ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ జరిగింది. మొత్తం ఓట్లు 24,606 ఉండగా.. 16,336 ఓట్లు పోలయ్యాయి.

# 15న భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సు

**వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం**

**రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం**

**పౌరుల హక్కులపై ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నిస్తారనే భయం**

**మీడియా సమావేశంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై ఈ నెల 15వ తేదీన ఒంగోలులోని ఆచార్య రంగా భవన్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు, అనంతరం భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా భారత రాజ్యాంగంపై కనీసం అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగ సభ నిర్వాహకులు చెప్తున్నారన్నారు. గత 75 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం గానీ, రాజకీయ పార్టీలు గానీ పౌరులకు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. భారత రాజ్యాంగం పట్ల పౌరులకు అవగాహన కలిగి ఉంటే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ ఉద్యోగులను ఎక్కడ తమ ప్రాథమిక హక్కుల గురించి నిలదీస్తారోనని ఆందోళన చెందుతూ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు శ్రద్ధ వహించారని విమర్శించారు. భారతదేశ సర్వాంగీన అభివృద్ధి, భారత పౌరులు యావత్ ప్రపంచంలో బహుముఖమైన వికాసం పొందాలంటే కచ్చితంగా భారత రాజ్యాంగం అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు. అప్పుడు మాత్రమే ఒకరితో మరొకరు వ్యవహరించాల్సిన పద్ధతులు తెలుస్తాయన్నారు. సౌభ్రాతత్వ భావం, సమానత్వం, సార్వభౌమాధికారం, దేశపు లౌకికత్వం, సామ్యవాద విధానం పరిపుష్టత చేసుకోవాలంటే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నారు. రాజ్యాంగానికి ఆత్మ వంటి రాజ్యాంగ పీఠిక లోని సార్వభౌమ, సర్వశ్రద్ధాక, లౌకిక, సామ్యవాద అనే పదాలకు అర్థంతో పాటుగా, బాబు కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, న్యాయం జరిగేలా ఆలోచన, అవగాహన, విశ్వాసాల పై స్వేచ్ఛ కలిగి ఉండాలన్నారు. అవకాశాలలో, సమాజంలో సమానత్వం కలిగి ఉండాలన్నారు. ఇవన్నీ ఇక్కడికి ఉండాలంటే సోదర భావం చాలా అవసరం అన్నారు. దీనితోపాటు అవసరమైన సత్య నిష్ఠ కావాలన్నారు. దానికోసం అహర్నిశలు కనిపెట్టుకొని ఉండి, దానికి భిన్నమైన ధోరణులు వస్తే ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా, క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. అప్పుడు దుర్మార్గపు పాలకు తావు లేకుండా, మానవ వికాసం అపురూపంగా పెరుగుతుందన్నారు. అదే రాజ్యాంగ సభ నిర్వహణ వారి కోరిక, ఆలోచన, లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏడాది మార్చి నెల నుండి శతాధిక ఉన్నత పాఠశాలలు, 16 కు పైగా జూనియర్ కళాశాలలో, మూడు డిగ్రీ కళాశాలలు సందర్శించి విద్యార్థులను భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వత్తృత్వ పోటీలకు సమాయత్తం చేయటం జరిగింది అన్నారు. జూలై 20 తేది నుండి 26వ తేదీ వరకు విద్యార్థినీ, విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాలలో వత్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన నిర్వహించే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సుకు విశిష్ట అతిథులుగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టీపాటి వెంకటేశ్వర్లు, ఓ పి టి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రగతిశీల ప్రజాస్వామ్యం మేధావుల వేదిక నాయకులు, సీనియర్ అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యాధికులు, విద్యార్థిని విద్యార్థులు, దేశభక్తులు విరివి గా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సమావేశంలో ఓపిటిఆర్ చావలి సుధాకర్ రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, గడ్డం మురహరిరావు, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, రిజిస్టర్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఎంఎ సలార్, నక్క అయ్యన్న, చల్లా సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఉడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్ అభినందనలు తెలిపిన జనసైనికులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం 31 నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. ఈ పదవుల పంపకాల్లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులులు షేక్ రియాజ్‌కు ఒంగోలు అభివృద్ధి కమిటీ (ఉడా) ఛైర్మన్ పదవి వరించింది. (తరువాయి 4లో...)

# మార్కాపురం జిల్లా ఏర్పాటు చారిత్రక నిర్ణయం



## ఐదు నియోజకవర్గాల సమ్మిళితం

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 12)
మార్కాపురం ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి కల నెరవేరబోతోందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రకటించారు. ప్రత్యేక మార్కాపురం జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, చాలా త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుందని ఆయన షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. కొత్త జిల్లాగా యర్రగొండపాలెం, దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు అనే ఐదు నియోజకవర్గాలను కలిపి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. “ఇది మన ప్రాంత అభివృద్ధికి కొత్త యుగానికి నాంది” అని ఆయన అన్నారు.

**ఐదు నియోజకవర్గాల సమ్మిళితం**

ఎక్కువ విస్తీర్ణం, విభిన్న వనరులు, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు కలిగిన ఈ ఐదు నియోజకవర్గాలు ఇప్పుడు ఒకే పరిపాలనా యూనిట్ కిందకు రానున్నాయి. యర్రగొండపాలెం అరణ్య సంపద, దర్శి వ్యవసాయ ఉత్పత్తి, కనిగిరి గనులు, మార్కాపురం విద్యా,వాణిజ్య కేంద్రం, గిద్దలూరు సాంస్కృతిక వారసత్వం కలిపి జిల్లాకు బలమైన ఆర్థిక, సామాజిక పునాది కాబోతున్నాయి. “ఒకే జిల్లా కింద ఐక్యత పెరిగి, అభివృద్ధి వేగం రెట్టింపు అవుతుంది” అని ఎమ్మెల్యే తెలిపారు.

**ప్రజల ఆకాంక్షలకు గౌరవం**

ఈ డిమాండ్ కేవలం ఇటీవలి కాలంలో పుట్టిందికాదుబీ దశాబ్దాలుగా కొనసాగుతోందని కందుల నారాయణరెడ్డి గుర్తుచేశారు. “ప్రజలు ఎన్నోసార్లు ర్యాలీలు, ఆందోళనలు చేశారు. మేము అసెంబ్లీ నుండి గ్రామ సభల వరకు ఈ విషయాన్ని నిరంతరం ప్రస్తావించాము. చివరికి ప్రభుత్వం ప్రజల మనసు వినింది” అని చెప్పారు. కొత్త జిల్లా ఏర్పాటుతో రెవెన్యూ, పోలీసు, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, రహదారులు వంటి విభాగాలకు ప్రత్యేక కార్యాలయాలు వస్తాయి. ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి.

**అభివృద్ధి పటములో కొత్త అధ్యాయం**

జిల్లా స్థాపనతో రహదారి, నీటి పారుదల, పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్‌యార్డులు వంటి మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతమవుతుందని ఎమ్మెల్యే చెప్పారు. “ప్రతి నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తాం. ఈ ఐదు నియోజకవర్గాల కలయికతో వచ్చే ఆర్థిక శక్తి, మానవ వనరులు జిల్లాను త్వరగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయి” అని తెలిపారు. పార్టీలు, కులాలు, వర్గాలు అనే తేడాలు పక్కన పెట్టి ప్రజలు ఒకే లక్ష్యంతో కదలడం ఈ విజయానికి ప్రధాన కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. “ప్రతీ ఊరి నుండి, ప్రతీ వర్గం నుండి వచ్చిన మద్దతు ఈ ఫలితానికి దారి తీసింది. ఇది కేవలం మార్కాపురం గెలుపు కాదుబీ మొత్తం ఐదు నియోజకవర్గాల గర్వకారణం” అని అన్నారు.

**వైసీపీ ప్రభుత్వ వైఖరి పై మండిపాటు**

“వైసీపీ ప్రభుత్వం గతంలో మార్కాపురం జిల్లా చేస్తామని చెప్పి, గెజిట్లో పేరే రాయకుండా తప్పించుకుంది. ప్రజల ఆకాంక్షలను అగౌరవపరిచింది. మేము నిరంతరం పోరాడకపోతే ఈ రోజు కూడా మార్కాపురం జిల్లా కలగానే మిగిలిపోయేది” అని మండిపడ్డారు.

**చరిత్రలో నిలిచే రోజు సమీపంలోనే**

ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసేందుకు నిశ్చయించుకొన్నారు. దానిలో భాగంగానే మంత్రివర్గ ఉప సంఘాన్ని సైతం ఏర్పాటు చేశారు. ఫలితంగా ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే రోజు మన చరిత్రలో స్వర్ణాక్షరాలుగా నిలుస్తుంది. భవిష్యత్తు తరాలకు ఇది మంచి పునాది అవుతుంది. అభివృద్ధి పరంపరను కొనసాగించి మార్కాపురం జిల్లాను ఆంధ్రప్రదేశ్‌లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హామీ ఇచ్చారు.




## మద్యం అమ్మకాలకు అడ్డాగా బాబాయ్ రెస్టారెంట్

### పేరుకే బాబాయ్ ఫ్యామిలీ రెస్టారెంట్
### మద్యానికి అడ్డాగా మారిన వైనం
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, ప్రజలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, ఆగస్టు 12)
మార్కాపురం నగరంలోని ఎస్‌వీకేపీ కాలేజీ సమీపంలో వెలసిన బాబాయ్ రెస్టారెంట్ పేరుకే రెస్టారెంట్...కానీ అక్కడ జరిగేది మాత్రం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయని ప్రచారం సాగుతోంది. ఈ అక్రమ మద్యం దుకాణంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. పేరుకే రెస్టారెంట్‌గా ఉండి, లోపల మాత్రం నిత్యం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు పీకల దాకా తాగి తూలిపోతూ ఆ ప్రదేశంలో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాలేజీ సమీపంలో ఉండటంతో విద్యార్థినులు ఆ మార్గం గుండా వెళ్లడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. తరచూ మద్యం మత్తులో అల్లరి చేసే కొందరు వ్యక్తుల కారణంగా ఆ ప్రాంతం భయానక వాతావరణంగా మారిందని వారు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ నిర్లక్ష్యం వెనుక వారికి కూడా నెల నెలా మామూళ్ళు అందుతున్నాయా (తరువాయి 4లో...)

## రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

### సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ల కు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం అన్నదాత సుఖీభవ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కాస్ట్ సుమోటో డ్రైవ్, డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎంక్వయిరీ పెండేన్సీ, జాయింట్ ఎల్‌పీఎం సమస్యకు పరిష్కారం, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీమతి జయలక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ శాఖలో డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎంక్వయిరీ పెండేన్సీ ని త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి జాయింట్ ఎల్‌పీఎం సమస్యలకు పరిష్కారం చేపేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యుల అరెస్టు

### సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వేమనకు అభినందనలు
### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ లక్ష్మి నారాయణ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)
గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యులను పొదిలి పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పొదిలి పట్టణంలోని ఎస్‌టీ కాలనీ, చిన్న చెరువు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పొదిలి పోలీస్ స్టేషన్‌లో దర్శి డిఎస్పీ బి లక్ష్మీ నారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. ముద్దాయిలు కలికి సాయి కుమార్‌రెడ్డి, బిక్రం కుమార్, సుజిత్ కుమార్, పవన్ కుమార్, దీపు కుమార్, కోలా బాబురావు అనే ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో కొందరు బిహార్ రాష్ట్రానికి చెందినవారు కాగా, మరికొందరు స్థానికులు అని తెలిపారు. వీరి వద్ద నుండి మొత్తం ఎనిమిది కిలోల ఆరు గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు తొంభై ఆరు వేల రూపాయలు. కలికి సాయి కుమార్ రెడ్డి వద్ద 2.445 కిలోలు, బిక్రం కుమార్ వద్ద 1.112 కిలోలు, సుజిత్ కుమార్ వద్ద 1.150 కిలోలు, పవన్ కుమార్ వద్ద 1.097 కిలోలు, (తరువాయి 4లో...)

# అప్రజాస్వామిక జీవోలు దగ్ధం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

ప్రభుత్వ విద్యాసంస్థలలోకి విద్యార్థి,ప్రజా సంఘాలు వెళ్లటానికి అనుమతులు లేకుండా ఆగస్టు ఒకటో తారీకు న ప్రభుత్వం విడుదల చేసిన జీవో ని వెంటనే రద్దు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఒంగోలులోని భాగ్యనగర్ కూడలిలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను దగ్ధం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల పరిరక్షణ కోసం, వాటి అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేసి, అనేక విజయాలు సాధించిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతుల కోసం పోరాడుతూ, విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తూ, వారిలో రాజకీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా కృషి చేస్తున్న విద్యార్థి సంఘాలకు అనుమతులు నిరాకరిస్తూ జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు.. కేజీ నుండి పీజీ వరకు విద్యార్థి సమస్యలు పరిష్కారం చేయకుండా, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేయకుండా, నారాయణ, చైతన్య, భాష్యం వంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ, వారు విద్యార్థుల దగ్గర నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి సంఘాలు ప్రశ్నించకూడదా అని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో విద్యార్థి సంఘంలో ఉండి, రాజకీయ నాయకుడిగా ఎదిగి నేడు ముఖ్యమంత్రి కాలేదా అని ప్రశ్నించారు? అధికార తెలుగుదేశం పార్టీ విద్యార్థి సంఘం టిఎన్ఎస్ఎఫ్ ద్వారా మీరు విద్యార్థుల వద్దకు వెళ్తూ అధికార పీఠం ఎక్కలేదా అని ప్రశ్నించారు? ఈ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటుకు పునాదులు వేసింది విద్యార్థి సంఘాలు కాదా , విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా పోరాటం చేసింది విద్యార్థి సంఘాలు కాదా అని ప్రశ్నించారు. కనక ప్రభుత్వం తక్షణమే విద్యార్థి సంఘాల నిషేధం కొరకు విడుదల చేసిన జీవో ని వెనక్కి తీసుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు సిహెచ్. సిసింద్రీ బాబు, నాయకులు మోషే, విల్సన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకండ్లగుంట గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ

**రాష్ట్ర సమాచార కమిషన్ ఉత్తర్వులు**

**ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలన**

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 12)



మండలంలోని పెదకండ్లగుంట గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డ్స్, గ్రామపంచాయతీ ఆస్తులు, జమ ఖర్చులు సంబంధించి 12 అంశములకు సమాచారం కోరుతూ బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఎన్.నాగార్జున రెడ్డి 2023వ సంవత్సరం ఫిబ్రవరి 23వ తేదీన సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దాఖలు చేసిన దరఖాస్తును ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి పరిష్కరించి సమాచారం ఇవ్వని కారణంగా రెండవ అప్పీలు విచారణ అనంతరం రాష్ట్ర సమాచార కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులను సైతం ధిక్కరించి చట్టవిరుద్ధంగా వ్యవహరించిన పంచాయతీరాజ్ శాఖ అధికారుల పనితీరుపై ఆగ్రహించిన రాష్ట్ర సమాచార కమిషన్ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కి స్పందించని కారణంగా దరఖాస్తుదారుడు చేసిన ఫిర్యాదుపై విచారించిన రాష్ట్ర సమాచార కమిషన్ ఈనెల 28వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం కొండేపి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు పెదకండ్లకుంట గ్రామపంచాయతీ రికార్డులు దరఖాస్తుదారుడు స్వయంగా తనిఖీ చేయుటకు అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం ఉదయం కొండేపి ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తుదారుడు ఎన్. నాగార్జున రెడ్డి, పెద్దకండ్లకుంట గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబయ్యలు మండల విస్తరణ అధికారి ముప్వ అంజలీదేవి సమక్షంలో పెద్దకండ్లకుంట గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు. అనంతరం దరఖాస్తుదారుడు నాగార్జునరెడ్డి, సహాయకులు మారంరెడ్డి కొండలరావులు మీడియాతో మాట్లాడుతూ దరఖాస్తులో కోరిన 12 అంశములకు గాను 4 అంశాలకు రికార్డులు అందుబాటులో ఉండగా, పంచాయతీ కార్యదర్శి నిర్వహించవలసిన 20 రికార్డులకు గాను 8 రికార్డుల సమాచారం మినహా 12 కీలక రికార్డులు నిర్వహించడం లేదని తనిఖీలో వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు.

# గంజాయి విక్రయానికి పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యుల అరెస్టు



దీపు కుమార్ వద్ద 1.102 కిలోలు, కోలా బాబు రావు వద్ద 1.007 కిలోల గంజాయి లభ్యమైందన్నారు. ఈ కేసులో బిహార్‌కు చెందిన సుజిత్ కుమార్ పొదిలి సమీపంలోని పోతవరం గ్రామంలో కోటి అనే వ్యక్తి ఆవుల షెడ్‌లో పని చేస్తున్న సమయంలో కలికి సాయి కుమార్ రెడ్డితో పరిచయం ఏర్పడింది. సాయి కుమార్ రెడ్డి పెద్ద మొత్తంలో గంజాయి కావాలని అడగగా, సుజిత్ కుమార్ తన గ్రామానికి చెందిన బిక్రం కుమార్‌ను సంప్రదించి గంజాయి తెప్పించి ఇచ్చేవాడు. అనంతరం సాయి కుమార్ రెడ్డి పొదిలి, పరిసర ప్రాంతాల్లో కోలా బాబురావు ద్వారా గత సంవత్సరం నుండి విక్రయిస్తున్నాడు. ఈ వారం సెలవులు, శుభకార్యాలు ఉండటంతో అధిక మొత్తంలో గంజాయి కావాలని సుజిత్ కుమార్‌ను మళ్ళీ అడిగాడు. సుజిత్ కుమార్ బిక్రం కుమార్‌ను సంప్రదించగా అతడు ఒడిశా రాష్ట్రంలోని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. అయితే ఒంటరిగా రాలేక తన స్నేహితులు సుజిత్ కుమార్, పవన్ కుమార్, దీపు కుమార్‌లను వెంటబెట్టుకొని పొదిలి చేరుకున్నాడు. అంతలో పొదిలి పోలీసులకు అందిన సమాచారం ఆధారంగా సిఐ, ఎస్ఐ, డిప్యూటీ తహసీల్దార్, విఆర్ఓలతో కలిసి దాడి చేసి ముద్దాయిలను పట్టుకొని, గంజాయి స్వాధీనం చేసుకున్నారన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబర్చిన దర్శి డిఎస్పీ బి లక్ష్మీ నారాయణ, పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు గౌతం, శివారెడ్డి, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మద్యం అమ్మకాలకు అడ్డాగా బాబాయ్ రెస్టారెంట్






అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. మద్యం విక్రయం పూర్తిగా నిషేధించబడిన ప్రదేశంలో ఇంత బహిరంగంగా అక్రమ మద్యం విక్రయం కొనసాగడం పై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. రెస్టారెంట్ పేరుతో మద్యం అమ్మకం కొనసాగితే, ఇది కాలేజీ వాతావరణాన్ని పూర్తిగా చెడగొడుతుంది. రేపటి తరం భవిష్యత్తు దెబ్బతింటుంది అని స్థానిక పెద్దలు హెచ్చరిస్తున్నారు. ఎక్సైజ్ విభాగం ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని బాబాయ్ రెస్టారెంట్ పై ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయాన్ని అరికట్టాలని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ఆరోగ్యం, యువత భవిష్యత్తు కోసం కఠిన చర్యలు తప్పనిసరి అని వారు గట్టిగా చెబుతున్నారు. మరి ఆ దిశగా అధికారులు చర్యలు చేపడతారో లేక మామూళ్ళమత్తులో మునిగిపోతారో వేచి చూడాలి మరి....!

# రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ






# ఉడా ఛైర్మన్‌గా షేక్ రియాజ్ అభినందనలు తెలిపిన జనసైనికులు

గతంలో ఓ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకటించినప్పటికీ ఆ పోస్టు పై కోర్టును కొందరు ఆశ్రయించడంతో దానిని తాత్కాలికంగా నిలుపుదల చేశారు. దీంతో మంగళవారం విడుదల చేసిన 31 మంది జాబితాలో ఆయనకు ప్రముఖ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి వరించింది. ఈ నేపథ్యంలో జనసైనికులు పలువురు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన పై ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, జనసైనికులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వనని ఆయన తెలిపారు.

# ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 12)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. వెంకట మురళి అధికారులకు సూచనలు చేశారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏపీఎన్ఆర్ఈజీఎస్ పనుల కింద మండలాలలో మిగిలి ఉన్న 46 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. పనులకు సంబంధించి లేబర్ బడ్జెట్ వినియోగంపై వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకపోవడం గల కారణాల పై ఆయన ఎంపీడీవోలను ఆరా తీశారు. ఎంపీడీవోలకు ఇచ్చిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలన్నారు.ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటలో ముందు వరుసలో ఉన్నటువంటి ఎంపీడీవోలకు ఆగస్టు 15వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయుటకు వారి పేర్లను ప్రతిపాదించాలని పిడి డ్వామా కు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి జాబ్ కార్డుల జారీ పై ఆయన ఆరా తీశారు. మండలాల్లో దిగువ స్థాయి కుటుంబాలను గుర్తించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు. జాబ్ కార్డు లేకపోవడం వలన వారు పొందవలసిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన అన్నారు. పి 4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ పై జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ విషయమై ఆయన గణాంకాలను పరిశీలించారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీలో మార్గదర్శకులను గుర్తించి వారికి బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయాలని ఆయన తెలిపారు. నీడ్ బేస్డ్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలన్నారు. నీడ్ బేస్డ్ సర్వేను పూర్తి చేయని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. సర్వేను ప్రతి మండలంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్లపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల నమోదుపై వైద్యాధికారులను ఆయన ఆరా తీశారు. గడిచిన రెండు రోజుల్లో కొల్లూరు మండలం లో పెద్దలంక, చింతలలంక గ్రామాలలో 2 కేసులు, ఈదుపల్లి,యాజలి లో ఒక్కొక్క కేసు నమోదయిందని వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారికి ఇస్తున్న వైద్యంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. డెంగ్యూ కేసులపై లైన్ డిపార్ట్మెంట్లన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు డెంగ్యూ కేసులపై సమీక్ష చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీల్లో ఎక్కడా కూడా వర్షపునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మండలాల్లో సచివాలయ సిబ్బంది, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సిబ్బందికి డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి వారికి అందజేసి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రతి నివాస ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు ఉంచాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్, స్ప్రేలు చేయాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు సిబ్బంది చేత పనిచేయించాలని, అట్లు పనిచేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారాలను హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ లో లెగిసిని ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. ఏ గ్రామంలోనైనా డెంగ్యూ కేసులు నమోదైతే ఆ గ్రామం మొత్తం ఇంట, బయట, కాలువలో యాంటీబయాటిక్ స్ప్రే చేయాలన్నారు. చెత్త సేకరణ పై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఎక్కువ శాతం నమోదైన మండలాల ఎంపీడీవోలను ఆయన ఆరా తీశారు. మండలాల్లో చెత్త సేకరణ విషయమై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. జిల్లాలో టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతున్నాయని, టైఫాయిడ్ జ్వరాలు సోకడానికి గల కారణం త్రాగునీటి కలుషితమే కారణమని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా లో డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నాయో లేదో పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆయన సూచించారు. ఏ ప్రాంతంలో నైతే టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతాయో ఆ ప్రాంతంలో నీళ్ల వినియోగంపై పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమోదైన తర్వాత తీసుకునే చర్యలకు గాను, ముందుగా చర్యలు తీసుకొని కేసులు నమోదు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి డ్రామా విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్‌రెడ్డి, బాపట్ల డిఎల్డిఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్డిఓ పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పీఎం మాధవి, అన్ని మండలాల ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో మరో ముందడుగుగా పల్లెనిద్ర ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**గ్రామాలలో సమస్యల పరిష్కారానికి "పల్లె నిద్ర" ద్వారా ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రకాశం పోలీసులు**
**సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు పల్లె నిద్ర ఓ శక్తివంతమైన వేదిక**
**సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)**
ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా పోలీసులు "పల్లెనిద్ర" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ప్రజాసేవలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోందని జిల్లా ఎస్పీ అన్నారు. పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి బస చేసి, ప్రజలతో మమేకమవుతున్నారు. పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మార్చి నుండి జూలై వరకు జిల్లావ్యాప్తంగా గ్రామాలలో 650కు పైగా కార్యక్రమాలను నిర్వహించినట్లు, ఇందులో డి.ఎస్.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. ప్రజలు శాంతియుత జీవనం గడపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. పల్లెనిద్రలో భాగంగా పోలీసు అధికారులు ప్రజల సమస్యలను నేరుగా వింటున్నారు. ఒక సమస్య తీవ్రంగా మారకముందే, ప్రారంభ దశలోనే దాని పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎస్పీ గారు పేర్కొన్నారు. గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండి, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పల్లెనిద్ర ద్వారా పోలీసుల సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏ.పి.కె ఫైల్స్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాల గురించి ప్రజలకు వివరించి, అపరిచిత కాల్స్, లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ లేని కారణంగా మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, చట్టాల గురించి, అలాగే గంజాయి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. నేరాల నివారణకు, నిందితులను పట్టుకోవడానికి సి.సి.టి.వి. కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేసేందుకు మరియు ప్రజల భద్రతను పెంపొందించేందుకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని, ట్రాఫిక్ నియంత్రణ, నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించడం, నేరాలు జరగటానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలు, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట,జూదం తదితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజలు తమ వంతు సహకారాన్ని అందిస్తే అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటమే కాదు, ప్రజలతో నేరుగా మాట్లాడే, చైతన్యం కలిగించే కార్యక్రమంగా ఇది అమలు చేస్తున్నట్టు వివరించారు. జిల్లావ్యాప్తంగా నేర నివారణలో ప్రజలను భాగస్వాములుగా మార్చేందుకు "పల్లె నిద్ర" ఒక గొప్ప వేదికగా మారుతోందన్నారు.

## హ్యాండ్‌వాష్ పై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)**
జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పొదిలి నగరపంచాయతీ పరిధిలో మంగళవారం డాక్టర్ శరత్ చంద్ర ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్కూల్లో ముఖ్య అతిథిగా డాక్టర్ శరత్ చంద్ర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి నులి పురుగుల మాత్రల ఉపయోగాలు గురించి అవగాహన కలిగించడం జరిగింది. అలాగే నులి పురుగులు ఉన్న వారికి వచ్చే లక్షణాలను తెలియచేశారు. ప్రతి 6 నెలలకి ఒకసారి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని తెలియచేశారు. వ్యక్తి గత పరిశుభ్రత గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు. కేజీబీవీలోని మొత్తం 224 కి గాను 215 మంది విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ అనురాధ, హెచ్‌వీ మెరీనా, ఏఎన్ఎం కె విజయ, లక్ష్మీ , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నామన్న నేతలు**




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 12)**
వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన 6 కుటుంబాల వారు కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన ప్రగడ మాలకొండయ్య, ప్రగడ నర్సింగరావు, ప్రగడ మాల్యాద్రి ప్రగడ మాధవ, నారాయణ వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే గారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , యువ నాయకులు విద్యాశాఖ , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి , సంక్షేమాన్ని చూసి తెలుగుదేశం పార్టీ ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గారు తెలియజేశారు... పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతాని కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమానికి ఆకర్షితులై వైసీపీ పార్టీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని భవిష్యత్తులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో కష్టపడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామంలో కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మోహన్ పాల్గొన్నారు.

# అపహరణకు గురైన బాలికను గంట వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ప్రకాశం పోలీసులు

**బాలికను సురక్షితంగా అప్పగించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు, ప్రజలు**

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 12)**




రాచర్ల మండలంలో జరిగిన బాలిక అపహరణ ఘటనలో పోలీసులు త్వరితగతిన స్పందించి, అపహరణకు గురైన 8 సంవత్సరాల బాలికను గంట వ్యవధిలోనే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. రాచర్ల మండలంలోని అనుములవీడు హైస్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న బాలికను, గుర్తుతెలియని వ్యక్తి ఒకరు స్కూల్‌కి వచ్చి మీ నాన్న పిలుస్తున్నారు, అంటూ నమ్మించి కారులో తీసుకెళ్లారు. కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటన ఉదయం 08:30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. 10.30 నిమిషాలకు బాలిక కనిపించక పోవడంతో తల్లిదండ్రులు రాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాచర్ల పోలీసులు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వెంటనే రంగంలోకి దిగారు.

జిల్లా ఎస్పీ ఈ కిడ్నాప్‌ను అత్యంత తీవ్రంగా పరిగణించి, తక్షణమే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అంతేగాక చుట్టుపక్కల జిల్లాలైన కర్నూలు, కడప, పల్నాడు,బాపట్ల , నెల్లూరు జిల్లాల ఎస్పీలకు కూడా సమాచారం అందించి అప్రమత్తం చేశారు. జిల్లా అంతటా, సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులను అప్రమత్తం చేసి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన విస్తృత తనిఖీలు, ఆకస్మిక తనిఖీలను గమనించిన కిడ్నాపర్లు భయపడిపోయి, వారు పెద్దారవీడు, దేవరాజు గట్టు వద్ద బాలికను వదిలి పారిపోయారు. బాలికను గుర్తించిన పోలీసులు బాలికను సురక్షితంగా రక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ సకాలంలో పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల త్వరితగతిన చర్యలు తీసుకోగలిగామని, ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మీ పిల్లలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికను కిడ్నాప్ చేసిన దుండగులను పట్టుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. తమ బిడ్డ అపహరణకు గురైన వెంటనే ఆందోళనతో, భయంతో ఉన్న సమయంలో, జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, స్వయంగా ఫోన్ చేసి, భయపడకండి, రెండు మూడు గంటల్లోగా మీ పాపను క్షేమంగా మీ వద్దకు తీసుకొస్తామని భరోసా ఇచ్చారని తల్లిదండ్రులు తెలిపారు. జిల్లా ఎస్పీ మాటలు విన్న తరువాత మేము కొంతమేర ధైర్యంగా ఉండగలిగామని, కేవలం ఒక గంటలోనే మా పాప కనిపించిందని తెలిసి ఎంతో ఆనందించామని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ జిల్లా ఎస్పీ , పోలీసులు చూపిన ప్రత్యేక చొరవ, చేసిన ప్రయత్నాలు వెలకట్టలేనివని, మా బిడ్డను సురక్షితంగా రక్షించిన పోలీసు శాఖకు హృదయపూర్వక అభినందనలు, అలాగే వేగంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. బాలికను గుర్తించుటలో అత్యంతప్రతిభ కనపరిచిన మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, గిద్దలూరు రూరల్ సీఐ జై.రామకోటయ్య, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

**కరేడు వైద్యాధికారి ఏ అనిల్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)** మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు అంగన్వాడీ సెంటర్స్ లలో జాతీయ నులిపురుగుల



నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగుల నివారణకు అందించారు. విద్యార్థులందరికీ హ్యాండ్ వాష్ గురించి వివరించి అలాగే నులి పురుగుల వల్ల కలిగే నష్టాల గురించి అవి ఎక్కడ నుంచి వ్యాప్తి చెందుతాయి ఎలా వ్యాప్తి చెందుతాయి వాటి వలన జరిగేటటువంటి దుష్పరిణామాలు విద్యార్థులకు వివరించి మాత్రలు మింగించడం జరిగింది కరేడు ప్రభుత్వ పాఠశాలలో కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ గారు అలాగే ఉలవపాడు ప్రభుత్వ హైస్కూల్ నందు మండల ఎంపీడీవో గారు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచీవో, పీహెచ్‌ఎన్ , హెచ్‌వీ పర్యవేక్షించినారు ఈ కార్యక్రమంలో సీహెచ్‌వోలు, ఏఎన్‌వోలు, ఆశా కార్యకర్తలు పాల్గొని మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమం కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 5433మంది పిల్లలకు గాను ఈ రోజు 5372 మంది పిల్లలకు మాత్రలు 98% మింగించడం జరిగింది ఎవరైతే ఈరోజు స్కూళ్లకు హాజరుకాని పిల్లలకు 20వ తేదీ ఈ నెలలో మా పప్ కార్యక్రమం నిర్వహించి తిరిగి మాత్రలు మింగని పిల్లలందరికీ మింగించడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు.

# మేం హామీ ఇచ్చాము - నెరవేర్చాం

## అన్నదాతలే మా ప్రథమ ప్రాధాన్యం

**రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది**
**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**
**గిద్దలూరు పట్టణంలో అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా**
**450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ**
**సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతు సోదరులు**











(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 12)
రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని, అన్నదాతలే మా ప్రథమ ప్రాధాన్యం అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డు నుండి కుమ్మరాంకట్ట సెంటర్ వరకు అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా నియోజకవర్గంలోని రైతు సోదరులు సుమారు 450 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రైతులతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి రైతులు పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని, విత్తనం కొనుగోలు నుంచి పంట విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నామని, గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. గత 5 ఏళ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దీనికి కారణం జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసుపుస్తకాల పైనా తన బొమ్మ వేసుకున్నారని, మేం రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని, అన్నదాత సుఖీభవ పథకం కింద, రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని, వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ నీటితో కళకళలాడుతున్న రిజర్వాయర్లు, 90% నీటితో నిండి ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ లో ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పంట డబ్బులు జమ చేయబడ్డాయని, మామిడి, మిర్చి , పొగాకు రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసిందని, వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ. 300 కోట్ల పంట నష్ట పరిహారం అందించిందని, సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయని, రాయలసీమకు వరప్రదాయని అయిన హంద్రీ నివా సుజల స్రవంతితో పాటు పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేశామని, ఆగస్టు 15 వ తేదీన మహిళకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల సారధ్యంలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవీ నారాయణ, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రైతు సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రా రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సంఘం నాయకులు, రైతు సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## పొదిలిలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 12)
పొదిలి మండలంలోని బుచ్చెన్నపాలెం, పొదిలి -5 గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ప్రస్తుత ఖరీఫ్ సీజన్2025 లో వేసినటువంటి పంటలకు తప్పనిసరిగా అందరూ రైతులు క్రాప్ ఇన్సూరెన్సు నమోదు చేయించు కోవాలని , క్రాప్ ఇన్సూరెన్స్ కి సంబంధించిన గడువును జూలై 31 నుండి ఆగష్టు 14 వ తేదీ వరకు పొడిగించారు. రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి రూ.430, సజ్జ రూ.156, వరి పంటకు రూ.860, మిరప పంట రూ.4,500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకు రావాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని , మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు తెలిపారు. పొదిలి 1, పొదిలి5, రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులతో ఏవో మాట్లాడారు. ఈ పంట నమోదుకు యజమాని రైతులు వాళ్ళ పొలాన్ని కౌలుకు ఇచ్చినట్లయితే కౌలు రైతుల కు సహకరించాలని వారి పొలాలను తప్పనిసరిగా ఈ పంట నందు నమోదు చేయవలసిన పని ఉందని అని పొదిలి మండల వ్యవసాయ అధికారి తెలిపారు. గ్రామ సహాయకులు అందరూ మీ పరిధిలోని గ్రామాల్లో రైతులందరికీ తెలిసే విధంగా మసీదు, గుడి చర్చి, రచ్చబండ వంటి ప్రదేశాల్లో చాటింపు వేయించాలని తెలిపారు. కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 12)
1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రాలను ఇవ్వాలని వైద్యాధికారి కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని 15 సచివాలయ పరిధిలో ఉన్న 5249 పిల్లలకు గాను వీరిలో




5107 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలను మింగించినట్లు వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, విస్తరణ అధికారి సురేష్, గిరిజ, సూపర్వైజర్లు శ్రీనివాస్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాథన్ జయంతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 12)
గ్రంథాలయ పితామహులు చిరస్మరణీయులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని మర్రిపూడి గ్రంథాలయంలో రంగనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ గ్రంథాలయ దినోత్సవం, లైబ్రేరియన్స్ డే ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కే సత్యనారాయణ పాఠకుల ఉద్దేశించి మాట్లాడారు. ఎస్ఆర్ రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రాన్ని అభివృద్ధి చేస్తూ తద్వారా గ్రంథాలయ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని ఆయన చేసిన సేవలు ఇప్పటికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చిరస్మరణీయులుగ నిలిచారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, కాశిరెడ్డి, చెంచయ్య, రమణారెడ్డి పలువురు పాటకులు ఉన్నారు.

## నక్ష సర్వే పై సమీక్ష



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న నక్ష సర్వే కార్యక్రమం గురించి మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు సచివాలయ అడ్మిన్, ప్లానింగ్, రెవిన్యూ, అమెనీటీఎస్ , ఎడ్యుకేషన్ సెక్రటరీలతో ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో గౌరవ కమీషనర్ మాట్లాడుతూ, ఈ నక్ష. సర్వే భారతదేశం లో మొత్తం 157 మున్సిపాలిటీ పరిధిలో జరుగుతుంది అని, అందులో మన ఆంధ్ర రాష్ట్రంలో 10 మునిసిపాలిటీలలో ఈ నక్ష సర్వే చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 3 మున్సిపాలిటీ పరిధిలలో మాత్రమే జరుగుతోందని తెలిపారు. ఈ నెల ఆగష్టు 1వ తేదీన నక్ష సర్వే యొక్క పురోగతి గురించి కేంద్ర ప్రభుత్వం సంబంధిత జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నక్ష సర్వేని నిర్దేశిత సమయంలోపల ఈ నక్ష సర్వే పూర్తిచేసిన యెడల మన ఒంగోలు నగర పాలక సంస్థ కు సుమారు 50 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహక రూపేణా అందచేస్తుందన్నారు. వాటితో మన ఒంగోలు నగరంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టవచ్చు అని తెలిపారు. ఈ నక్ష సర్వే పూర్తిచేయుటకు మనకి ఇంకా 30 రోజులు మాత్రమే గడువు ఉంది అని, కనుక సచివాలయ సెక్రటరీలు అందరు కూడా టీం వర్క్ తో పనిచేసి ఈ నక్ష సర్వే ని పూర్తి చేయాలి అని కమీషనర్ కె వెంకటేశ్వరరావు ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, ఈ నక్ష సర్వేని త్వరగా పూర్తిచేయుటకు ప్రతి సచివాలయము లో గల 5 గురు సెక్రటరీలను ఒక టీం గా ఏర్పాటు చేసాము అని, ఇందులో గల ప్రతి సెక్రటరీ కూడా ఈ సర్వే లో వారి యొక్క బాధ్యతను తప్పనిసరిగా నిర్వహించాలి అని తెలిపారు. నక్ష సర్వే పట్టణ భూభాగాల యొక్క సమగ్రమైన, ఖచ్చితమైన జియోస్పేషియల్ డేటాబేస్ను నిర్మించి, వాటిలోఆస్తి సరిహద్దులు, యాజమాన్యం, ఇతర సంబంధిత సమాచారం ఉంచబడుతుంది. ఇది సమర్థవంతమైన పట్టణ ప్రణాళికకు మద్దతు ఇస్తుంది. నక్ష సర్వే ఆస్తి లావాదేవీలను క్రమబద్ధీకరించడంలో, పారదర్శకమైన భూమి యాజమాన్యాన్ని నిర్ధారించడంలో సహాయపడుతుంది. నక్ష సర్వే ద్వారా రోడ్లు, నీటి సరఫరా, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్లాన్ చేయడానికి, అమలు చేయడానికి ఖచ్చితమైన భూమి సమాచారం అందిచబడుతోందన్నారు. భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా, మునిసిపాలిటీలు, స్థానిక సంస్థలు ఆస్తి పన్నులు, ఇతర ఆదాయాలను ఖచ్చితంగా అంచనా వేయడానికి సహాయపడుతుంది. ఇది ఆదాయ సేకరణను పెంచడానికి ,మెరుగైన ఆర్థిక నిర్వహణకు దారితీస్తుందన్నారు. నక్షా యొక్క జియోస్పేషియల్ డేటాను దుర్బల ప్రాంతాలను మ్యాప్ చేయడానికి, ప్రమాదాలను అంచనా వేయడానికి, విపత్తు సంసిద్ధత, ప్రతిస్పందన కోసం ప్రణాళిక వేయడానికి ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, వరదలు లేదా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో, సకాలంలో తరలింపు, సహాయ చర్యలను సులభతరం చేయడంలో ఇది సహాయపడుతుంది. భూమి సమాచారాన్ని సులభంగా పొందేలా చేయడం ద్వారా, నక్ష భూమి యాజమాన్యం, లావాదేవీలలో పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని, ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలందరూ వారి యొక్క భూ హద్దులను చూపించి మా సర్వే బృందాలతో సహకరించి నిర్దేశిత సమయంలో ఈ సర్వే ని పూర్తిచేసే విధంగా సహకరించవలసిందిగా నగర ప్రజలను కమీషనర్, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావుతో పాటు, అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుధాకరరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, సర్వేయర్ ఆవుల శ్రీనివాసరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి పూజితను ఆశీర్వదించిన ఎంపిటిసి ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 12)
దిండు రవీంద్ర బాబు కుమార్తె లక్ష్మి పూజిత వివాహ వేడుక పామూరు పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలి

**ఎంపీపీ భూలక్ష్మి**

**అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం**




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 12)
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడి వేడి గా జరిగింది. ఎంపీపీ భూలక్ష్మి అధ్యక్షతన సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభ మయ్యింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. ఈ క్రమంలో ఎన్ ఆర్ జి ఎస్ అధికారుల తీరుపై సర్పంచుల సంఘం అధ్యక్షుడు కేతగుడిపి సర్పంచి పెద్ద మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామంలో పనిచేస్తున్న కూలీల దగ్గర నుంచి వారానికి 300 చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారని స్థానికంగా నివసించని వ్యక్తులకు కూడా హాజరులు వేస్తూ డబ్బులు దండుకుంటున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని విరుచుకుపడ్డాడు. మీర్జా పేట ఎంపీటీసీ సభ్యురాలు పార్వతి రమేష్ రెడ్డి వెలుగు సిబ్బంది పనితీరును సభ దృష్టికి తెచ్చారు. పొదుపు గ్రూప్ సభ్యులకు లోన్ లు ఇప్పించకుండా తిప్పుకుంటున్నారని,కార్యాలయంలో ఏపీయం అందుబాటులో ఉండటం లేదని సభ దృష్టికి తెచ్చారు. అసలు ఈ సంవత్సర కాలంలో మండలంలో ఎంత మంది పొదుపు సభ్యులకు లోన్లు ఇప్పించారో చెప్పాలని నిలదీశారు. పంచాయతీలో పారిశుధ్యం పనులు చేయాలంటూ పంచాయతీ సెక్రటరీలు తమపై ఒత్తిడి చేస్తున్నారని, లక్షల రూపాయలు ఇప్పటికే ఖర్చు చేశామని సర్పంచుల సభ దృష్టికి తెచ్చారు. చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తే గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు..ఎంపీపీ భూలక్ష్మి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని, పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి సూచించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ భూలక్ష్మి ఎంపీడీవోను ఆదేశించారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ కిషోర్ కుమార్, ఈపిఓఆర్‌డి సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదే

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 12)

కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.

పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలపై పరిశ్రమల యాజమాన్యం, అనుబంధశాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు. కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సంక్షేమ పథకాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆ సంఘటిత రంగ కార్మికులందరిని ఈ శ్రమ పోర్టల్ లో చేర్చాలన్నారు. మన రాష్ట్రంలోని కార్మికులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు విధిగా ఈ శ్రమ కార్డులు జారీ చేయాలన్నారు. ఏ పరిశ్రమలోనైనా కార్మికుడిగా పని చేస్తుంటే వారిని తప్పనిసరిగా పిఎఫ్, ఈఎస్ఐ లో రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురి గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పని దినాలలో ఒకరోజుకు ఎనిమిది గంటలే పనిచేయాల్సి ఉందన్నారు. 8 గంటల పని దినాలు పక్కాగా అమలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వారానికి ఒక సెలవు తప్పనిసరిగా ఉండాలన్నారు. జాతీయ పండుగ దినాలు, ప్రభుత్వ సెలవు దినాలను కార్మికులకు వర్తింపచేయాలన్నారు.

పరిశ్రమలు, వివిధ కంపెనీలకు సంబంధించిన యజమానులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులకు ఆన్ లైన్ ద్వారానే వేతనాలు అందించాలన్నారు. కార్మికులందరిని రాష్ట్ర ఎంప్లాయ్ మెంట్ పోర్టల్లో చేర్చాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్య పరిచి, పథకాల పై అవగాహన కల్పించాలన్నారు. కోస్తాతీర ప్రాంతాలుగా ఉన్న బాపట్ల జిల్లాలో ఆక్వా, అనుబంధ పరిశ్రమలు, తదితర పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ త్రినాథ్, డిప్యూటీ కమిషనర్ గాయత్రిదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వెంకట శివప్రసాద్, సహాయ కార్మికశాఖ అధికారి వి సాయిజ్యోతి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, తదితర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

ఒంగోలు పట్టణంలోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండు రోజుల క్రితం హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మృతి చెందగా తను ఉంటున్న హాస్టల్ గది నుండి దుర్వాసన రావడంతో గమనించిన విద్యార్థులు హాస్టల్ సిబ్బంది సమాచారం అందించారు. మృతి చెందిన విద్యార్థి నెల్లూరు జిల్లా కందుకూరు మండలం, అనంతసాగరం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి భాస్కర్‌గా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రావాల్సి ఉంది.

# తడి, పొడి చెత్త ఇంటి నుండి వేరు చేయాలి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 12)

తడి, పొడి చెత్త అనేది ఇంటి నుంచి వేరుచేసి స్వీకరించడం జరగాలని, ఇంటి మహిళలకు, క్లాప్ మిత్రులకు డిపిఓ వెంకటనాయుడు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పొన్నలూరులో డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకట నాయుడు మాట్లాడుతూ కుళ్ళిపోవు స్వభావం ఉన్న పదార్థాలు నా డెప్పు తొట్టిలో లో వెయ్యాలని, ప్లాస్టిక్ సంబంధించినవి, గాజు, కార్డు బోర్డ్స్, చెక్కలు విడివిడిగా స్మాల్ ఫిట్స్‌లో వేయాలని సూచించారు. ఆకుపచ్చ రంగు చెత్త డబ్బాలో వంట చేసేటప్పుడు వచ్చే కూరగాయలు, తొక్కలను, మిగిలిపోయిన అన్నం ఎండు ఆకులు, ఆకుకూర కాడలు, ఆకుపచ్చ రంగు డబ్బాల వేయాలని, నీలం డబ్బాలో ప్లాస్టిక్ కవర్లు అట్ట పెట్టెలు చెక్కలు విద్యుత్ వస్తువులు గాజువి ఇతరత్రా పనికిరాని వస్తువులను నీలం డబ్బాల వేయాలని, ఇంజక్షన్స్ మందులు సంబంధించినవి ఎర్ర రంగ డబ్బాల వేయాలని తెలిపారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి చెట్టు దగ్గర సేకరించిన తడి పొడి చెత్తను వర్మి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ సుజాత, పంచాయతీ కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే మా లక్ష్యం

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

### 200 ట్రాక్టర్లతో ర్యాలీ

### పండుగలా రైతు సంబరాల ర్యాలీ

### కదలివచ్చిన రైతన్నలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 12)

రైతుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రైతు సంబర యాత్ర పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏఎంసి కార్యాలయంలో జరిగిన సభలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలతో పాటు సబ్సీడి పై పనిముట్లు అందేలా చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం - దాచుకోవడం తప్ప జరిగిందేమీ లేదన్నారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి అనేది చేసి చూపించామన్నారు. గత వైసీపీ పాలనలో కనిగిరిలో అభివృద్ధి కనుచూపుమేరలో కనిపించలేదన్నారు. కానీ వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తుంటారని, వాటిని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి పై చర్చకు రమ్మని కూటమి శ్రేణులు సవాళ్ళు విసరవచ్చన్నారు. రైతులందరికీ ఈ క్రాప్ చేయించేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అన్ని పథకాల పై అవగాహన కల్పిస్తూ వారికి ప్రభుత్వపరంగా వచ్చే పథకాలను పార్టీలకు అతీతంగా రైతులకు అందించాలని ఏడి ని ఆదేశించారు. ఏఎంసి ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రన్న పాలనలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక అమరావతి గ్రౌండ్ నుండి పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్‌ల మీదుగా ఏఎంసి కార్యాలయం వరకు 200 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఉగ్ర ట్రాక్టర్ నడుపుతూ రైతులను, కూటమి శ్రేణులను ఉత్తేజపరిచారు. ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో నూతన సొసైటీ అధ్యక్షులను రైతులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, అద్దంకి రంగబాబు, వెంకటేశ్వర్లు, పరమేశ్వరరావులతో పాటు పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, రామయ్య, వెంకటరెడ్డి, శ్రీను, గాయం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాకా గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

మండలంలోని కరేడు పంచాయతీ వాకా గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం వాకా గ్రామంలో అలగాయపాలెం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పనుల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పనితీరు అద్భుతమని ప్రజలు స్పందిస్తున్నారు. తల్లికి వందనం, దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, పెల్లేటి శ్రీనివాసులరెడ్డి, గుమ్మడి శీను, కోమట్ల శ్రీనివాసరెడ్డి, కోమట్ల మహేష్, పాదాల గోపి, గుమ్మడి నరసారెడ్డి, మున్నం మహేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్స్ ర్యాలీని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 12)

అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి. రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గ రైతులచే నిర్వహించే భారీ ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14, ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయస్వామి వారి దేవస్థానం నుంచి గుంటూరు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ వరకు సాగే ఈ ర్యాలీలో రైతులు,మహిళా రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం, ఈ ర్యాలీ పురవీధుల్లో సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏల నూతన కమిటీ ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

మండల కేంద్రమైన ఉలవపాడు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వీఆర్‌ఏ సమావేశం జిల్లా సహాయక కార్యదర్శి వై. బాలు అధ్యక్షతనలో వీఆర్‌ఏ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పే స్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్‌ఏలుగా గుర్తించాలని, నైట్ వాచ్మెన్, అటెండర్, డ్రైవర్ ఉద్యోగాలు వీఆర్‌ఏలచే నియమించాలని డిమాండ్ చేస్తూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు దాసరి బ్రహ్మయ్య, మండల అధ్యక్షులు చిరితోటి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నీలం సుబ్బారావు, ట్రెజరర్ దాసరి హరిబాబు, సహాయక కార్యదర్శి నన్నం కొండల రాయుడును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు జి రమేష్, టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.





## ఉలవపాడు ఆది ఆంధ్ర కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)

మండల కేంద్రమైన ఉలవపాడు ఆది ఆంధ్ర కాలనీలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు పంచాయతీ 250, 249, 247 బూతులకు సంబంధించి ఉలవపాడు ఆదిఆంధ్ర కాలనీవాసులు నుండి కూటమి ప్రభుత్వం పట్ల మంచి స్పందన లభించింది. ఇందులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పట్ల, దీపం 2 పథకం మూడు గ్యాస్ సిలిండర్ల పట్ల, తల్లికి వందనం పట్ల, అన్నదాత సుఖీభవ పట్ల, ఆగస్టు 15వ తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ఆది ఆంధ్ర కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విచారణకు హాజరైన సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)



వ్యూహం సినిమాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు రాసిన దానిపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్లో సినీ దర్శకుడు రాంగోపాల్



వర్మపై కేసు నమోదయిన సంగతి తెలిసిందే. గతంలో ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీకాంత్ వద్ద హాజరై రామ్ గోపాల్ వర్మ వివరణ ఇచ్చారు. మరల రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు విచారణకు రావాలని తాకీదులు అందడంతో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మంగళవారం ఉదయం 11:15 కి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీకాంత్, విచారణ రాత్రి వరకు సాగింది, రాంగోపాల్ వర్మ వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్ నగరికంటి శ్రీనివాసరావు తో పాటు అభిమానులు తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గర చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 13)

మండలంలోని కేజీబీవీ స్కూల్ నందు నులి పురుగుల నివారణ, నులిపురుగు మందులు పంపిణీ కార్యక్రమం జరిగింది. డాక్టర్ ఈ కార్యక్రమంలో డాక్టర్ అను సందీప్ మాట్లాడుతూ దీని ప్రధాన లక్ష్యం 1 నుండి 19 సంవత్సరంలో వయసుగల పిల్లలలో ఆరోగ్యాన్ని మెరుగుపరచడం పిల్లల్లో రక్తహీనత పోషకాహార లోపం ఎదుగుదల తగ్గడం మానసిక అభివృద్ధి మందగించడం వంటి సమస్యలకు కారణం అవుతున్నాయి. స్వచ్ఛత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాజరుకాని విద్యార్థులకు ఆగస్టు 20వ తేదీన మందులు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అను సందీప్, సిహెచ్ఓ. కే వి. చెన్నయ్య, ప్రిన్సిపాల్ పి.మంగమ్మ, ఎంఈఓ పెద్దిరాజు, సర్పంచ్ కె రాజారావు ఏఎన్ఎంఎస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలను సత్వరం పరిష్కరించండి

### అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
### పొజిషన్ సర్టిఫికెట్లు కోసం లబ్ధిదారుల్ని తప్పుకోవద్దు
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 12)

కందుకూరు మండలం లోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కందుకూరు మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని దానికి తగ్గట్లు అధికారులు అందరూ పనిచేసి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ముఖ్యంగా నూతనంగా ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు త్వరితగతిన పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి అవసరమైన అంచనాలను తయారు చేయాలని అధికారులు సూచించారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు.. ఈ అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఎంపీడీవో, ఎంపీపీ, జడ్పిటిసిలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, ఎంపీపీ ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి, అనసూయ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కందుకూరుగా మార్చడమే లక్ష్యం
## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 12)



కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం ఘన వ్యర్థాల బయోమైనింగ్ చెత్త శుద్ధీకరణ ప్రక్రియను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు..ఎన్నో దశాబ్దాలుగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు. ఘన వ్యర్థాల బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను రీసైక్లింగ్ చేసి, త్వరలోనే ఇక్కడ నుంచి చెత్తను పూర్తిగా తీసివేసేలా పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య గురించి అసలు పట్టించుకోలేదని, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నా వారికి జాలి కలగలేదని నాగేశ్వరరావు విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇంటింటికి తాను వెళ్లినప్పుడు ప్రజలు డంపింగ్ యార్డ్ సమస్య గురించి చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపుతానని అప్పుడే హామీ ఇచ్చానన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు వచ్చినప్పుడు కూడా ఇదే సమస్యపై హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెత్త రీసైక్లింగ్ కార్యక్రమం వేగంగా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 120 మున్సిపాలిటీ లో మొదటిగా 40 మున్సిపాలిటీల్లో ఈ చెత్త శుద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించారని, వాటిలో కందుకూరు కూడా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పురపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ కి కందుకూరు పట్టణ ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఎవరెన్ని అవంతరాలు సృష్టించినా కందుకూరు పట్టణంలో అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ప్రజలే తమకు సుప్రీమ్ అని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కాలం చెల్లిందని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చామని అన్నారు. కందుకూరులో లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, జగన్ పత్రిక సాక్షిలో అసత్యాలు రాయిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీలో ఎంత అభివృద్ధి జరిగిందో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలో ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డిఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..




## సీఐని కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 12)

కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా కొత్తగా విచ్చేసిన షేక్ అన్వర్ భాషాని కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దానికి తమ వంతుగా మీరు కూడా కందుకూరు శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యల మీద పూర్తిగా దృష్టి పెట్టి కందుకూరుకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమం లో సయ్యద్ అహ్మద్ భాష, ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రాష్ట్ర అధికారం ప్రతినిధి ముస్లిం మైనార్టీ సెల్ షేక్ మహబూబ్ బాషా (రూబీ), జిల్లా తెలుగు యువత కార్యదర్శి షేక్ ఖాదర్ భాష, ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షులు షేక్ ఆరిఫ్, ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షులు సయ్యద్ జియావుద్దీన్ , పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ నశీర్, ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖలీల్ , 15వ వార్డు అధ్యక్షులుషేక్ ఫాజిల్ , ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖుద్దూస్, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ,ముస్లిం మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మాభాష, జిల్లా తెలుగు యువత కార్యదర్శి సయ్యద్ ఖాదర్ వలీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ ముస్తాక్ , తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్




### విద్యార్థి హక్కుల పరిరక్షణ కోసం త్యాగాలకు సిద్ధం
### ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమిస్తాం
### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఒంగోలు నగరంలో స్థానిక మల్ల లింగయ్య భవన్ వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు భయం ఎరగని భారతీయుడు సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకులను ఈ దేశం నుండి వెళ్లగొట్టి దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తల్లి పొత్తుల్లోనే పిడికిలి బిగించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనయాడారు దేశానికి స్వాతంత్రం వచ్చినా విద్య వ్యవస్థలో అనేక నిర్బంధాలపైన ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగిస్తూ గుమస్తాలు సృష్టించిన మెకాలే విద్యను వ్యతిరేకిస్తూ విద్య అందరికీ అందుబాటులో రావాలని అందరికీ ఉపాధి కల్పించాలని దేశ విద్యార్థి యువకుల పట్ల ఏఐఎస్ఎఫ్ ఇప్పటికీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని కేంద్రంలో రాష్ట్రంలో వరుసగా రాజ్యాధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థ కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు యూనివర్సిటీలలో,ఇంజనీరింగ్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, ఇంటర్మీడియట్, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో హక్కుల కోసం పోరాటం చేసి సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంటే సమస్యలు పరిష్కరించడం పాలకులకు చేతకాక విద్యార్థి సంఘాలపై జీవోలు తీసుకుని వచ్చి ప్రభుత్వ విద్యను మరింత నిర్వీర్యం చేసేలా కుట్ర చేస్తుందని దీన్ని విద్యార్థి లోకం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు 89 వసంతాలు పూర్తి చేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఇది పోరాటాల సమయమని విద్యా హక్కులు కాపాడుకునేందుకు ముందుండే పోరాటాలకు సిద్ధం కావాలని తెలియజేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థి యువజన పోరాటాల్లో వారి హక్కుల సాధనలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వారి సమస్యలు పరిష్కారం చేతగాక ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో విద్యార్థులను యువకులను మోసం చేస్తున్నాయని గుర్తు చేశారు దేశంలో అందరికీ ఉపాధి కావాలని భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ ద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులు అందరికీ ఉపాధి కల్పించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,మున్నా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు అరుణ్,తేజ, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి తాహీద్, మండల కార్యదర్శి ఇఫ్రాజ్, పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ తొలి సభ నిర్వహించి పునాది వేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన ఏఐఎస్ఎఫ్ యువతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి రగిలించిందని వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తు కోసం పోరాడే శక్తివంతమైన వేదిక స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు పేద, వెనుకబడిన విద్యార్థుల కోసం హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక సదుపాయాలు సాధించడంలో ముందుండి పోరాడింది అన్నారు. విద్య వాణిజ్యకరణను వ్యతిరేకిస్తూ, ప్రభుత్వాలు విద్యకు ఎక్కువ నిధులు కేటాయించేలా నిరంతరం ఒత్తిడి తెచ్చింది అన్నారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తాహీద్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ చదువుతూ పోరాడు పోరాడి సాధించు నినాదంతో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతోంది అని అన్నారు. పేద విద్యార్థులకు చదువే ఆయుధమని, అందుకే సమాన విద్యావకాశాల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇఫ్రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ఏఐఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడంలో ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది అని అన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర పోరాటంలో చూపిన త్యాగస్ఫూర్తిని నేటి



విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. శాస్త్రీయ విద్యా విధానం, మౌలిక సదుపాయాలు, ఉచిత మరియు నాణ్యమైన విద్య అందరికీ అందే వరకు మా పోరాటం ఆగదు అని హామీ ఇచ్చారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన వేడుకలు, చెప్పుల బజార్, గార్లపేట రోడ్డుల మీదుగా భారీ ర్యాలీగా కొనసాగాయి. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి విద్యార్థులకు, స్థానికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఖాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, మీరావలి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కో కన్వీనర్ జీవన్ బాబు, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో నకిలీ మస్టర్లకు చెక్

## ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

### ఉదయం, మధ్యాహ్నం రెండుపూటల హాజరుతో నగదు చెల్లింపులు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 12)
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో సాంకేతిక మార్పులు వస్తున్నా మాస్టర్లు మాయాజాలానికి అడ్డుకట్ట పడటం లేదు. బోగస్ మస్టర్లు కట్టడి చేయడం అధికారులకు సవాల్ గా మారింది. దీని దృష్టిలో పెట్టుకుని కొత్త విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చారు. మండలంలో ఇక నుంచి ముఖ ఆధారిత హాజరు అమలు చేయనున్నారు. కృతిమ మేధ(ఏఐ) ఆధారిత వ్యవస్థ ద్వారా సమాచారం పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొత్త విధానంలో మండలంలో ఉపాధిహామీ సిబ్బంది హాజరు వేస్తున్నారు.ముఖ ఆధారిత హాజరుకు సంబంధించి మస్టర్ల నమోదులో క్షేత్ర సహాయకులు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఇప్పటికే అనేక సార్లు సామాజిక తనిఖీల్లో వెలుగు చూశాయి. ఇప్పటి వరకు పనులకు వచ్చిన వారికి హాజరు వేసేందుకు వేతనదారులను ఒక చోట ఉంచి ఫొటో తీసి అప్లోడ్ చేసేవారు. కొందరు క్షేత్ర సహాయకులు జాబ్ కార్డులేనివారిని సైతం ఫొటోలు తీసి మస్టరు వేసేవారు. ఆ మేరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించేది. దీని వల్ల ప్రజాధనం దుర్వినియోగమవుతున్నా.. అధికారులు బాధ్యులకు అపరాధ రుసుం విధించడం.. మళ్లీ యథావిధిగా వారి పని వారు చేసుకోవడం సాధారణమైంది.

**ఏఐ సాంకేతిక అనుసంధానంతో హాజరు..**

కొత్త విధానంలో చిత్రంలో ఎంత మంది ఉంటే అంత మందికే హాజరు నమోదవుతుంది. ఫలితంగా సులభంగా పనికి వచ్చే వారి సంఖ్యను గుర్తించి..వారికే మాత్రమే మస్టర్లు నమోదు చేసే అవకాశం కలుగుతుంది. దీనికి తోడుగా సమాచారాన్ని ఏఐ సాకేతిక ఆధారిత వ్యవస్థ ద్వారా





డేటాబేస్కు అనుసంధానం చేస్తారు. సిబ్బంది తీసిన ఫొటోలు ఉన్నవారు జాబ్ కార్డులు ఉన్నవారా.. లేనివారా..? అనేది కూడా గుర్తించేందుకు వీలుంటుంది. ఎవరుపడితే వారి పేరున హాజరు నమోదు చేయడం ఇక నుంచి వీలుపడదని ఉపాధి హామీ ఏపిఓ మోషే అన్నారు.

# కార్పొరేట్ హాస్పిటల్‌కి ధీటుగా కొండేపి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 12)
కార్పొరేట్ హాస్పిటల్‌కి ధీటుగా కొండేపి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు గర్భిణీ తల్లులకు క్రిటికల్ ఆపరేషన్ చేయవలసిన కేసులు కూడా ఫ్రీ





డెలివరీలు చేయిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ నాగమణి గడిచిన రెండు రోజులలో మూడు డెలివరీ కాన్పులు గాను ఒక్క సిజరిన్ డెలివరీ రెండు ఫ్రీ డెలివరీలు చేసిన కొండపి ప్రభుత్వ వైద్యులు. అనంతరం పిల్లల తల్లులకు ఫిజియోథెరపీ ఎలా చేయాలి అని కొండపి ప్రభుత్వ వైద్యులు అవగాహన కల్పిస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 12)
సమాచార హక్కు చట్టం పై ఎంపిడిఓ టి సుకుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పలు విషయాలు వివరించారు. ప్రతి భారతీయ పౌరుడు ప్రభుత్వ కార్యాలయాలలో వారికి అవసరమైన సమాచారం కోసం రూ.10 చెల్లించి కార్యాలయములో గల పౌర సమాచార అధికారి నుండి 30 రోజులలోపు సమాచారమును పొందవచ్చున్నారు. 30 రోజుల లోపు పౌర సమాచార అధికారి సమాచారము ఇవ్వని యడల ఆ కార్యాలయములో గల మొదటి అప్పీలేట్ అధికారికి అప్పీలు చేయవచ్చని తెలిపారు. మొదటి అప్పీలేట్ అధికారి కూడా సరైన సమాధానం ఇవ్వని యడల రెండవ అప్పీలేట్ అధికారి, కమీషనర్, సమాచార హక్కు కమీషన్, మంగళగిరి వారికి అప్పీలు చేవచ్చునని తెలిపారు. అనంతరం జాతీయ గీతము ఆలపించి సదస్సును ముగించారు.

# నష్టాలలో విద్యుత్ సంస్థ

## ఏపిసిపిడీసిఎల్ సిఎండి పి పుల్లారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 12)
స్మార్టు మీటర్లలో అధునాతన సాంకేతక పరిజ్ఞానం వున్నదని అందుకే వాటిని ఉపయోగించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఏపిసిపిడీసిఎల్ సిఎండి పి. పుల్లారెడ్డి తెలిపారు. సాధారణ పర్యటనలో భాగంగా మాచర్ల వచ్చిన ఆయన మంగళవారం స్థానిక విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కె.సి.పి అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థ నష్టాల్లో నడుస్తుందని, ప్రభుత్వ శాఖలు, పంచాయితీలు విద్యుత్ వినియోగ చార్జీలు సకాలంలో చెల్లించరని, ప్రభుత్వ పథకాలలో లబ్దిపొందే ఎస్సీ,ఎస్టీ తదితర వినియోగదారుల నుండి విద్యుత్ చార్జీలు రావన్నారు. సాదారణ వినియోగదారుల్లో కూడాబకాయిలుపెరిగిపోతున్నాయని, అందువలన విద్యుత్ సంస్థ నష్టాల్లో నడుస్తుందని చెప్పారు. స్మార్టు మీటర్లు వినియోగం వలన ప్రిపెయిడ్‌కు వెళ్ళే అవకాశం వుందని, బిల్లు చెల్లించకపోతే విద్యుత్‌సరఫరానిలిపివేయటం తేలికవుతుందని తెలిపారు. అందువలనే నూతనంగా వచ్చిన స్మార్టు మీటర్లు



ఉపయోగించటానికి ప్రభుత్వం సిద్దంగావుందన్నారు. స్మార్టు మీటర్లు వలన బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాదానమిస్తూ కెవిఎచ్ ప్రకారం చార్జీలు నమోదు చేస్తుండటంతో లోడ్ ఎక్కువ పడినప్పుడు యూనిట్లు ఎక్కువ వినియోగం అయినట్లు చూపిస్తుందని, మోటర్లకు కెపాసిటర్లు అమర్చుకొని లోడ్ పడకుండా చూసుకొంటేసరిపోతుందన్నారు. దానిపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వాడిన విద్యుత్ వాడకానికి కూడా సర్‌చార్జీలు ఇప్పుడు పడుతున్నాయని, అద్దెకు వుంటున్న వారు అంతకు ముందు ఎవరో వాడిన విద్యుత్‌కు వీరు పెనాల్టీ చెల్లించాల్సి వస్తుందని అడగ్గా ఇంధన ధరలు పెరటం వలనో, బొగ్గు రేట్లు పెరటం వలనో పడినభారం సర్దుబాటులో భాగంగా సర్ చార్జీల రూపంలో ఏడాడికోమారు పడతాయన్నారు.గతఐదేళ్ళలో ప్రభుత్వం చార్జీలు వేయకపోవటం వలన ఆ భారంఇప్పుడువినియోగదారులుపై పడుతుందన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా ఎటువంటి అదనపు చార్జీలు వేయటం లేదన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించానని, ఇక్కడ వున్న సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగిందన్నారు. పాత బకాయిలు విడతల వారీగా వసూలు చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. మాచర్ల కు ఒక నూతన సబ్ స్టేషన్ మంజూరైనట్లు తెలియపరిచారు. అధికారులు, సిబ్బంది కొరత వున్నట్లు తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తానన్నారు. వినియోదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని సిఎండి పి. పుల్లారెడ్డి కోరారు. ఆయన వెంట టెక్నికల్ డ్కెరక్టర్ ఎ. మురళికృష్ణయాదవ్, ఎస్సీఆపరేషన్స్ డా.విజయ్‌కుమార్, ఈఈ అపరేషన్స్ ఎన్. సింగయ్య, ఎస్ఏవో వెంకటేశ్వరరావు స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 14 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయించాలి

**ఆధునిక వ్యవసాయంతో ఆర్థిక ప్రగతి**
**ఉద్యాన పంటల వైపు రైతును ప్రోత్సహించాలి**
**19న జరిగే కిసాన్ మేళాను జయప్రదం చేయాలి**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 12)**
ఆధునిక వ్యవసాయం తోనే రైతు ఆర్థిక ప్రగతి సాధ్యమని, ఉద్యాన పంటల సాగు దిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఫెర్టిలైజర్స్ డీలర్లు, సహకార సంఘాల సీఈఓ ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ఆర్థిక ప్రగతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వినుకొండ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతు ఆదాయం వచ్చే పంటల సాగు చేసినప్పుడు నియోజకవర్గం ఆర్థిక ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. మన ప్రాంతంలో 1.30 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని, దానిలో ఈ ఏడాది 14వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. పండ్ల తోటల సాగుతో ఎకరాకు లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని, ఉద్యాన సాగు పంటలకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, మరియు రాయితీలు అందిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు ఆర్థిక ప్రగతికి బాటలు వేసేందుకు ఈనెల 19వ తేదీన వినుకొండ మార్కెట్ యార్డులో మెగా కిసాన్ మేళ జరుగుతుందని, ఆధునిక వ్యవసాయం- ఆర్థిక ప్రగతి అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని, రైతుల అవగాహన పెంపొందించేందుకు ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి సైంటిస్టులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మెగా కిసాన్ మేళ్ళ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలో రైతులు వేలాదిగా తరలివచ్చి లాభసాటి వ్యవసాయం పై శాస్త్రవేత్తలు చేసే సూచనలు, సలహాలు పాటించి పండ్ల తోటల సాగుపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 19న జరిగే మెగా కిసాన్ మేళ సభా ప్రాంగణ స్థలాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పరిశీలించి ఏర్పాట్లు తడితిగతన పూర్తి చేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ప్రజా ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రాణాలను కాపాడుతున్న సీఎం సహాయనిధి

**14 నెలలో 5 కోట్లతో 733 మంది పేద కుటుంబాలను ఆదుకున్న కూటమి ప్రభుత్వం**

**రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్దపీట**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 12)**
కూటమి పాలనలో వేలాదిమంది పేద కుటుంబాలను సీఎం సహాయనిది ఆదుకొని ప్రాణాలు కాపాడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో మరే ప్రభుత్వం ఇవ్వనంతస్థాయిలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు కేటాయించి బాదిత పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. అనారోగ్యం బారిన పడి ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుంది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం 5 ఏళ్లలో 450 కోట్లు సీఎంఆర్ఎఫ్ కి ఖర్చు చేస్తే, 14 నెలల కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనారోగ్య బారిన పడిన వేలాదిమంది బడుగు బలహీన వర్గాల పేదలను 500 కోట్ల సహాయంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకోవడం జరిగిందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో 733 మంది బాధితులకు 5 కోట్ల 18 లక్షలు ఇవ్వటం జరిగిందని, మంగళవారం 89 మంది బాదిత కుటుంబాలకు 63 లక్షల 19వేలు సీఎం సహాయ నిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. గత వైసిపి పాలనలో రాష్ట్రమంతా అరాచకం, అవినీతి, దోపిడితో సర్వనాశనం చేస్తే, నేడు చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం దిశగా పయనిస్తూ వైద్యం విద్యకు పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు నాణ్యమైన విద్యను అందిస్తూ, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తూ, టెక్నికల్ నాలెడ్జ్ ని అందిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న సమర్థవంతమైన పాలనతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో 9.34 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని, దీని ద్వారా 10 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కలుగుతుందన్నారు. అనారోగ్య పరిస్థితులు మరింత భారం కాకూడదని ఆలోచనతో సీఎం సహాయ నిధిని అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోజనసేన నాయకులు నాగ శ్రీనురాయల్ ,కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# నులిపురుగులను నివారణ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,**
**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)**
కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిచే పంపిణీ చేసే నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులు వినియోగించుకుని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. నులిపురుగులు కడుపులో చేరితే, రక్తహీనతతో పాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. చదువు పై కూడా విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా విద్యకే నిధులను కేటాయిస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మునిసిపల్ చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే విజయలక్ష్మి, డాక్టర్ ఫణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# కనిగిరి ఆర్టీసీ డిపోను సందర్శించిన డిపిటిఓ సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 12)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకము విజయవంతం చేయడానికి కనిగిరి డిపోలో చేపట్టిన కార్యక్రమాలును పర్యవేక్షించడానికి మంగళవారం ఒంగోలు డి పి టి ఓ సత్యనారాయణ డిపోను సందర్శించారు. ప్రయాణికులకు ఏర్పాటుచేసిన తాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, ప్రయాణికులు వేచి ఉండే బెంచీలు వంటి మౌళిక సదుపాయాలను, ఆర్టీసీ ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. అలాగే బస్సు కండిషన్లు పరిశీలించారు. స్త్రీ శక్తి పథకము విజయవంతం కావడానికి బస్సు సర్వీస్ లను రీ షెడ్యూల్ చేయాలని సూచించారు. గుడిపాడు కొత్త పాలెం రూట్ ను సందర్శించి ఈ పథకం పై గ్రామ ప్రజలకు అవగాహన కలిగించి గ్రామాలకు అవసరమైన బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం యొక్క లక్ష్యాలను చేరుకోవడానికి మరింత కృషి చేయాలని సిబ్బంది కి డిపిటిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం పాల్గొన్నారు.

# యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్ 1 రిఫరీగా కరేడు వాసి సాదం శ్రీనివాస రావు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 12)**



మండలంలోని కరేడు గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించి నా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఆగస్టు 15 నుండి 25వ తేదీ వరకు విజయవాడలో జరుగు యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్1 ఆంధ్ర కబడ్డీ రిఫరీస్ బోర్డు నుండి ఎంపికైనట్లు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ యంగ్ అండ్ డైనమిక్ శ్రీకాంత్ యలమంచిలి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తనకు ఈ అవకాశం ఇచ్చి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రిఫ్రీస్ బోర్డు చైర్మన్ బి. మురళి కుమార్ పీడీ, కన్వీనర్ పి రవీంద్ర బాబు, ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్ర భాస్కరరావు, సెక్రెటరీ వై పూర్ణ చందర్రావుకి క్రీడాభివందనలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 12)
ఇటీవల బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి మండలంలోని మాలపాడు గ్రామంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం సిరిగిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది ఎంతగానో మా గ్రామ ప్రజలకు ప్రభుత్వపరమైన సేవలు చేశారని కొనియాడారు, ఎక్కడ పని చేసినా అక్కడ సంపూర్ణంగా సేవలు అందిస్తారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిరి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇమ్మడి కాశీనాథ్‌ను సత్కరించిన వెలుగు క్రాంతి కుమార్







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 12)
జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు మంగళవారం తర్లుపాడు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా జనసేన పార్టీ తరపున ఎన్నికైన వెలుగు క్రాంతి కుమార్ జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ని కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు క్రాంతి కుమార్ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా అవకాశం కలిపించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, సునీల్, మహేష్, వెలుగు పుల్లారావు, మహానంది, నాగయ్య, గుంటు మోషే, వెంకటనారాయణ, కాశయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, శివ సింగ్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రాధా డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 12)
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, వినుకొండ సీఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని రాధా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సమీర్ భాష, సత్యనారాయణలు పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్ కు బానిసలైతే భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో తెలిపారు. అలాగే ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాధా డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ఈ వ్యవసాయ సీజన్లో ఎరువుల కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సిసిఆర్సి కార్డుల మంజురుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, తహసిల్దార్లను, వ్యవసాయ శాఖ అధికార్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ఎరువుల సరఫరా, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డు ల మంజూరు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎరువుల కొరత రాకుండా రైతులు ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన గడువులోపు ఇ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండరాదన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలన్నారు. జి.ఓ ఎంఎస్ 30 ప్రకారం రేగులరైజేషణ్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్, రెవెన్యు అధికారులను ఆదేశించారు. రీ సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, నిర్దేసించిన గడువులోపు రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.




# యువతలో దేశభక్తి పెంపొందేలా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా యువతలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా అంతటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ అన్నారు. ఒంగోలులోని ఎన్టిఆర్ కళా పరిషత్ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల్ మేరకు జిల్లా వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా యువతలో దేశ భక్తిని పెంపొందించడంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నదే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలితమే మనకు స్వాతంత్ర్యం రావడం జరిగిందని, వారిని పేరు పేరునా వారి త్యాగాలను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం మనకోసం బతుకుతూ దేశం కోసం మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగస్వాములై దేశ భక్తిని, ఔన్నత్యాన్ని చాటుతూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జాతీయ పతాకంతో ర్యాలీలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాలను ఆగస్టు 15 తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేశభక్తిని పెంపొందించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, మెప్మా పిడి శ్రీహరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, మెప్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రంగా అప్రమత్తం కావాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 12)
భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. విపత్తు నిర్వహణ, పర్యవేక్షణపై ఆర్డీవోలతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలతో జలమయం అయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ చెప్పారు. భారీ వర్షాలకు రూపొందించిన ప్రణాళిక సమర్ధంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను వస్తే ఏ ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలో, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాల నుంచి 2.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న అధికారులు అప్రమత్తం కావాలన్నారు. మొదటి హెచ్చరిక వెలువడనుందన్నారు. ఈ నెల 14, 15 తేదీలలో భారీ వర్షాల హెచ్చరికలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు 4 లక్షల క్యూసెక్కుల కంటే మరింత పెరిగే అవకాశం ఉందని రివర్ కన్సర్వేటర్ అధికారులు నివేదికలు వచ్చాయన్నారు. అధికారులు మందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికలతో మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ముందుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తక్షణమే సహాయక చర్యలు తీసుకోవడంపై సిద్ధం కావాలన్నారు. గ్యాస్ సిలిండర్లు, వాహనాలు, జనరేటర్లు, ప్రోక్లైన్ యంత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, రివర్ కన్సర్వేటర్ కార్యనిర్వాహక ఇంజనీర్ రవికిరణ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్డిసిలు వరకుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీ గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలు నగరంలో ఎడతెరపి లేకుండా వర్షం

## జలమయమైన కర్నూల్ రోడ్డు రహదారులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 12)
ఒంగోలు నగరంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం కు కర్నూల్ రోడ్డు రహదారులు జలమయమయ్యాయి, బస్టాండ్ సెంటర్, అద్దంకి బస్టాండ్ వరకు వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు వాహనాలు రాకపోకలకు, అంతరాయం కలిగింది, రోడ్డు దాటేందుకు మహిళలు, చిన్నపిల్లలు వృద్ధులు ఇబ్బంది పడ్డారు.













# మంత్రి స్వామికి కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 12)
తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ఇటీవల ఎన్నికైన కొండపి నియోజకవర్గంలోని పలువురు సొసైటీ చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. జరుగుమల్లి సోసైటీ చైర్మన్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పొన్నలూరు మండలం చెరుకూరు సొసైటీ చైర్మన్ మాల్యాద్రి, ముప్పాళ్ళ సొసైటీ చైర్మన్ మన్నెం రమణయ్య, మర్రిపూడి మండలం చిమట సొసైటీ చైర్మన్ మలసాని కోటేశ్వరరావు, మర్రిపూడి సొసైటీ చైర్మన్ యర్రమోతుల శ్రీను, కొండపి సొసైటీ చైర్మన్ రావిళ్ల రఘునాథబాబు, టంగుటూరు సొసైటీ చైర్మన్ మక్కెన హరిబాబు తదితరులు మంత్రి డా.స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# విదేశీ విద్యా పథకానికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 12)
కందుకూరు పట్టణం ఆది ఆంధ్ర కాలనీకి చెందిన సూరపోగు సంతోష్ కుమార్ లావణ్యల కుమార్తె డెలిషియా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి ఎంపికైంది. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థి సూరపోగు డెలిషియా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థి డెలిషియాను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థి డెలిషియా అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సింగరాయకొండలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నది.. రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించిన విదేశీ విద్యా పథకం కాంపిటేటివ్ పరీక్షల్లో ఉత్తమ మార్కులతో విదేశీ విద్యా పథకానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా విదేశాల్లో ఉన్నత విద్య చదువుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టారని, పేదరికంతో బాగా చదువుకునే విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని, బాగా చదువుకొని రాష్ట్రానికి, నియోజకవర్గానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థి డెలిషియా కు తెలిపారు. సూరపోగు డెలిషియాను చదువులో బాగా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా తమ ప్రతిభను గుర్తించి విదేశీ విద్య అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి విద్యార్థినీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చదలవాడ కొండయ్య, ఉచ్చులూరి నిరంజన్, సుబ్బారావు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన సొసైటీ చైర్మన్‌లు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి,ఆగస్టు 12):
తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ఇటీవల ఎన్నికైన కొండపి నియోజకవర్గంలోని పలువురు సొసైటీ చైర్మన్లు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. జరుగుమల్లి సోసైటీ చైర్మన్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పొన్నలూరు మండలం చెరుకూరు సొసైటీ చైర్మన్ మాల్యాద్రి, ముప్పాళ్ళ సొసైటీ చైర్మన్ మన్నెం రమణయ్య, మర్రిపూడి మండలం చిమట సొసైటీ చైర్మన్ మలసాని కోటేశ్వరరావు, మర్రిపూడి సొసైటీ చైర్మన్ యర్రమోతుల శ్రీను, కొండపి సొసైటీ చైర్మన్ రావిళ్ల రఘునాథబాబు, టంగుటూరు సొసైటీ చైర్మన్ మక్కెన హరిబాబు మంత్రి డాక్టర్ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com